# దీపం చెప్పిన కతలు

గోపిని కరుణాకర్

జొరోమని వాన కురస్తా వుండాది. చీకట్లో గలగలమని మోరస్తా వాన నీళ్ళు పల్లానికి పరిగెత్తతా వుండాయి.

"పరిగెత్తే నీళ్ళల్లో పాపరకాయలు అద్దొద్దు అంటారు గదా! ఎందుకక్కా?" అని అడిగింది ఎగవింటి దీపం.

"పాపరకాయలు విషం గదా! అద్దితే నీళ్లుగూడా విషమైపోతాయని" చెప్పింది రాశింటి దీపం.

"గంగకి అంటు వుంటాదా?" అని అడిగింది ఎగవింటి దీపం.

## నీటిగాజులు

"గంగకి అంటులేదు కాని మనుషులు వాళ్ళు చేసిన పాపాలని వొదిలి గంగని అంటరానిదాన్ని చేస్తా వుండారు" అని చెప్పింది రాశింటి దీపం.

"ఎట్లెట్లా? గంగ అంటరానిదా?" అని అడిగింది ఎగవింటి దీపం.

"దానికి ఒక కత వుండాదిలే!" అనింది రాశింటి దీపం.

"ఆ కతేందో చెప్పరాదా?" అని అడిగింది ఎగవింటి దీపం.

దీపాలకల్లా చూసి తలాడిస్తా కతనెత్తుకునింది రాశింటి దీపం.

* * *

వెలమ దొరలు రాజ్జమేలే కాలంనాటి మాట.

కన్నడ రాజ్జెం నుంచి ఒగ మాదిగోడు బంగారుపాలేనికి వచ్చినాడు. రాచబాట పక్కన నాయనోరి సత్రం వుండాది. ఆ సత్రంలో తలదాచుకున్నేడు.

వగిసిలోవాడు తిరగని రాజ్జమంటూ లేదు. తిరగతా తిరగతానే ఒగ ఊళ్ళో పెండ్లి చేసుకున్నేడు. ఆడబిడ్డను కని వాడి పెళ్ళాం బాలింతరాలి రోగంతో కండ్లు మూసింది. ఆ బిడ్డని ఈపుకు కట్టుకోని తిరగతా తిరగతానే పెంచి పెద్దదాన్ని చేసి పెండ్లి చేసినాడు.


ఇప్పుడు వొంట్లో సత్తువ లేదు. తిరగలేడు. ఆ సత్రంలోనే కట్టెకడ తేర్చుకుందామని తీరుమానం చేసుకున్నేడు.

పొగులంతా చెప్పులు కుడతాడు. రాత్రయితే సత్రం పంచన పడుకుంటాడు. ఎవరైనా నాలుగు ముద్దలు పెడితే తింటాడు. లేదంటే చేద బాయి నీళ్ళతో కడుపు నింపుకుంటాడు. సాదువులతో చేరి బంగేకు తాగుతాడు. వాళ్ళతో గొంతు కలిపి బెమ్మంగారి తత్వాలు పాడతాడు.

ఇట్లా గడస్తా వున్నింది.

ఒగరోజు సత్రం పక్కనే కంపచెట్లల్లో మామిడిమొక్క ఒగటి నవనవలాడతా మోసులెయ్యడం చూసినాడు. కంపచెట్లను కొట్టేసి పాదుచేసి





నాడు. రోజూ మూడుపూటలా సత్తు కంచంతో నీళ్ళు పోసేటోడు.

అది కొన్నాళ్ళకి రెమ్మలేసింది. చూస్తా చూస్తా వుండగానే కొమ్మల్ని దించింది. పూలు పూసింది. పిందెలేసింది.

పూతాపిందెతో కళకళలాడే మామిడిమాకును చూసినప్పుడల్లా మాదిగోడికి కూతురే గెప్తికి వస్తా వుండాది. కండ్లల్లో నీళ్ళు తిరగతా వుండాయి. బిడ్డను చూసి చాన్నాళ్ళయింది. కాళ్ళాడేటప్పుడు కాశీకి పొయ్యి కూతుర్ని చూసొచ్చేటోడు. ఇప్పుడు అంతదూరం పోవడమంటే కుదరని పని. కూతురు గుర్తుకొచ్చినప్పుడు, చేసేపని పక్కన పెట్టి దుక్కపడతా కుర్చొనేవాడు.

ఒగరోజు తన బాదను ఒగ సాదువుతో అంగలార్చుకున్నేడు.

''ఓరి యెర్రోడా! దుక్కపడతా కుచ్చుంటే పనులు జరగవు. నువ్వు పోలేవు. సరే! బతికున్నట్టు పోవిడినైనా తెలుపు. మా నాయన బతికే వుండాడని నీ బిడ్డ కుశాలపడితింది గదా!'' అని చెప్పినాడు.

''పావురాయితో కబురంపదామంటే నేను మారాజును కాకపోతిని. ఎట్లా పంపేది సామి?'' అని యశనపడిపొయినాడు మాదిగోడు.

''ఎట్లా పంపతావా? చీరారైకా, పసుపు కుంకాలు సాంగెం పంపు. ఈ బాటమింద పొయ్యేటోళ్ళల్లో ఎవుడో ఒకడు కాశీకి పొయ్యేటోడు ఉండనే వుంటాడు'' అని చెప్పినాడు సాదువు.

ఆ మాటకు మాదిగోడు బలే కుశాలపడి ''నా కడుపులో పాలుపోసినావు సామి. ఈ పొద్దుట్నుంచే ఆ పనిమింద వుంటాను'' అన్నేడు.

ఆ పొద్దుట్నుంచి దావన పొయ్యేవాళ్ళను పట్టుకోని ''అయ్యా మీరేమన్నా కాశీకి పోతా వుండారా?'' అని అడిగేటోడు.

కొంతమంది ''లేదయ్యా పక్కూరికి పనుండి పోతావుండాము'' అని వోపిగ్గా సమాధానం చెప్పేటోళ్ళు.

''కాశీకి పొయినోడు కాటికి పొయినోడితో సమానం. మమ్మల్ని కోరి సావుతెచ్చుకోమంటావా?'' అని కొంతమంది కసురుకొనేటోళ్ళు. అయినా మాదిగోడు అడగటం మాత్తరం మానలేదు.

ఒగరోజు గుర్రమేసుకోని ఒగాయన వచ్చినాడు. చూసేదానికి మారాజులా వుండాడు. గుర్రాన్ని కానగచెట్టుకు కట్టేసి, కళ్ళెం ఇప్పుకోని మాదిగోడి దెగ్గిరికి వచ్చినాడు.

''కళ్ళెం తెగిపోయింది. చానాదూరం పోవల్ల. తొందరగా కుట్టియ్యి. కొంచేపు సత్రంలో నడుము వాలస్తాను'' అన్నేడు.

''కళ్ళెం తీసుకోని ''చానాదూరమంటా వుండావు. ఏ ఊరికి పోవల్ల సామి?'' అని అడిగినాడు మాదిగోడు.

''కాశీకి పోతావుండాను'' అని చెప్పినాడు.

ఆ మాటలకు పూలు రాలినట్టు జల్లుమనింది మాదిగోడి వొళ్ళు. కండ్లు సంతోసంతో మెరిసినాయి. నమ్మలేనట్టు ''నిజంగానే కాశీకి పోతావుండావా సామి?'' అని అడిగినాడు.

''నేను రత్నాల యాపారం చేస్తాను. రత్నాలు కొనేదానికి కాశీకి పోతావుండాను'' అని చెప్పినాడు.

''అట్లయితే, నాకు ఒగపని చేసిపెట్టాల సామి. సచ్చి నీ కడుపున పుడతాను'' అన్నేడు కళ్ళెన్ని సత్తు గిన్నెలోని నీళ్ళల్లో నానబెట్టి.

''నేను చెయ్యగలిగే పనైతే చేస్తాను. ఏం చెయ్యాలో చెప్పు?'' అని అడిగినాడు రత్నాల యాపారి.

''కాశీలో నా కూతురుంటాది. సాంగెమంది స్తావా సామి?'' కళ్ళెం కుడతా అడిగినాడు.

''నీ కూతుర్ని చానా దూరమిచ్చినావే?'' అన్నేడు ఆ రత్నాల యాపారి.

''ఏం చెయ్యల్ల సామి. ఆడబిడ్డ ఎప్పటికైనా ఆడ బిడ్డేగాని ఈడ బిడ్డగాదు గదా! కాళ్ళాడతా వున్నెప్పుడు సమచ్చరానికి ఒగసారి పొయ్యి



## అమీషా తాజా ఆరోపణలు

అమ్మానాన్నలతో అమీషా పటేల్ తగాదా ఎడతెగకుండా సాగుతోంది. ఇప్పుడా పిల్ల తాజా ఆరోపణేమిటంటే తమ్ముడు కూడా తనకు వ్యతిరేకమయ్యాడని. తల్లిదండ్రులు కారు గుంజుకున్నారనీ, చివరకు కప్‌బోర్డ్ తాళాలు కూడా దాచి పెట్టేశారని బాధపడుతోంది. ఇప్పుడు తన బ్యాంకు అకౌంటులో డబ్బులు కూడా తరిగిపోతున్నాయని తెగ ఆందోళన పడుతోంది. ఇంత జరిగినా విక్రమ్ భట్‌ను మాత్రం ఎవరేమన్నా మండిపడుతోంది.ముంబై శివారు ప్రాంతాల్లో ఆమె, విక్రం ఒక ఫ్లాట్ అద్దెకు తీసుకుని వుంటున్నారు. గుండమ్మకథ సినిమాలో జమున గుర్తుకువస్తోంది కదూ...

చూసొస్తా వుంటిని. ఇప్పుడు సాంగెమన్నా పంపిస్తే మా నాయన ఇంగా బతికే వుండాడని కుశాలపడితింది'' అన్నేడు మాదిగోడు.

''నీకు బిడ్డంటే బలే పాణంగా వుండాదే. సాంగెమే గదా! ఎత్తకపొయ్యి యిస్తాలే'' అన్నేడు రాత్నాల యాపారి.

రత్నాల యాపారి సత్రంలో కొంచేపు వొరిగినాడు. మాదిగోడు గబగబా ఊళ్ళోకి పొయినాడు. సాలెఈదికి పొయ్యి చీరా రైకా తీసుకోని, కోమటాయన అంగిట్లో పసుపుకుంకాలు తీసుకోని, దాసరి మల్లమ్మ అంగిట్లో గాజులు తీసుకోని, మేదర ఈదికి పొయ్యి రెండు చేటలు తీసుకోని, పరుగు మింద సత్రం కాడికి వచ్చినాడు.

ఆపాటికి రత్నాల యాపారి ఒగ కునుకుతీసి పైకిలేసినాడు.

సాంగేన్ని కొత్త చేటల్లో బద్దరం చేసి ''నా కూతురికియ్యి సామి'' అని రత్నాల యాపారి చేతికిచ్చినాడు.

''రత్నాల యాపారి నవ్వి ''నా కూతురికియ్యి అంటే ఎట్లా యిచ్చేది నేను. నీ కూతురు పేరు, కాశీపట్నంలో ఎక్కడుంటుందో వివరాలు తెలీకుండా?'' అన్నేడు.

''నా కూతురి పేరు గంగ. కాశీలో ఎవుర్నడిగినా చెప్పతారు. ఆనవాలేమిటంటే చేతులకి నీటి గాజులు తొడుక్కోని వుంటిం ది'' అన్నేడు మాదిగోడు.

పొద్దు వాటారింది. బంగారు వన్నె సూరీడు గంగలో మునకలేస్తా వుండాడు. అలలు మిలమిలా తణుకులీనతా తొణికిలేస్తా వుండాయి. చేపలు నీటిమింద పిల్లాగుంతలేస్తా వుండాయి. బూడిద వన్నె గువ్వలు నది మింద ఎగరతా, జమ్ము పొదల్లో వాలతా వుండాయి. దూరంగా హరిశ్చెంద్రుని ఘాట్లో పీనిగిలు కాలతా వుండాయి. చితి మంటలు చిటపటా చిటపటా మని నాలికలు కోస్తా వుండాయి.

''గంగమ్మా! ఎందుకు తెలీదు నాకు? నేను ఎవురో అనుకున్నేను. ఇస్తాలే!'' అని చెప్పి కళ్ళెం కట్టుకోని గుర్రమెక్కి యలబారిపొయినాడు రత్నాల యాపారి.

ఆ రాత్తిరి కంటారా నిద్రపొయినాడు మాదిగోడు. నిద్దట్లో కూతురు సాంగెం తీసుకొన్నెట్టు కలగన్నాడు.

రత్నాల యాపారి గుర్రమేసుకోని కాశీపట్నానికి పొయినాడు. వచ్చిన పని ముగించుకొని ఆఖరుగా, సాంగెమిచ్చే దానికి గంగవొడ్డుకు చేరినాడు. పడవెక్కి సరంగును నది మద్దెకు పొమ్మన్నేడు. పొద్దు వాటారింది. బంగారు వన్నె సూరీడు గంగలో మునకలేస్తా వుండాడు. అలలు మిలమిలా తణుకులీనతా తొణికిలేస్తా వుండాయి. చేపలు నీటిమింద పిల్లాగుంతలేస్తా వుండాయి. బూడిద వన్నె గువ్వలు నదిమింద ఎగరతా, జమ్ము పొదల్లో వాలతా వుండాయి. దూరంగా హరిశ్చెంద్రుని ఘాట్లో పీనిగిలు కాలతా వుండాయి. చితిమంటలు చిటపటా చిటపటా మని నాలికలు కోస్తా వుండాయి.

పడవ ఊయలూగతా నది మద్దెకు చేరింది.

కొత్తచేటను తీసుకోని పైకిలేచి ''గంగమ్మా! ఓ గంగమ్మా!'' అని పిలిచినాడు రత్నాల యాపారి.

ఆ పిలుపుకి గలగలా సుడులు తిరిగింది గంగమ్మ.

''మీ నాయన చీరారైకా, పసుపు కుంకాలు, పూలు పంపించినాడు. సాంగె మందుకో గంగమ్మా!'' అని మళ్ళా పిలిచినాడు.

గబుక్కున చేతులను చాచింది గంగమ్మ, సరంగు ఉలిక్కిపడినాడు. రత్నాల యాపారి గుండె జల్లుమనింది. నీటి గాజులు గంగమ్మ చేతుల్లో 'ధగధగా' మెరిసినాయి. ఆ మెరుపులకు కళ్ళు బూసుర్లు కమ్మినాయి రత్నాల యాపారికి. అంతలోనే మళ్ళా తేరుకోని, గాజులమింద దురాశతో దృష్టి పెట్టినాడు.

చేటను చేతుల్లో పెట్టినట్టే పెట్టి, యిచ్చినట్టే యిచ్చి, మరలు తిప్పి గంగమ్మకు తెలీకుండా కుడి చేతికున్న రెండు నీటిగాజుల్ని దొంగిలించినాడు రత్నాల యాపారి. తన ఆనవాలుగా తండ్రికిమ్మని ముక్కెర తీసి యిచ్చింది గంగమ్మ.

గంగమ్మ సాంగేన్ని అందుకుని నీటిలోకి చేతుల్ని ముడుచుకునింది. పసుపు కుంకాలు వొళ్ళంతా పూసుకునింది. చిలకపచ్చ రైక తొడుక్కునింది. బుట్టాలొచ్చిన నేతచీర కుచ్చెళ్ళుపోసి కట్టుకునింది. చెండుమల్లె పూలు తలలో ముడుచుకునింది.

రత్నాల యాపారి తిరుగు ప్రయాణంలో నాయనోరి సత్రంకాడ మాదిగోడ్ని కలిసి, గంగమ్మ యిచ్చిన ముక్కెరని ఇచ్చినాడు.

* * *

రత్నాల యాపారి నీటి గాజుల్ని అమ్మజూపినాడు గాని, అంత ఖరీదైనవి ఎవురు కొంటారు? మారాజులు తప్పా. దొరసానైనా కొంటుందేమోనని బంగారుపాలెం నగిరిలోకి పొయినాడు. పరదాల మాటున వుండి, నీటి గాజుల్ని చూసిన దొరసానికి కండ్లు బైర్లు కమ్మినాయి. చెప్పినంత దుడ్డు యిచ్చి మారుమాట్లాడకుండా గాజులు తీసుకునింది.

ఆ రాత్తిరి భోజనాలైనాక పట్టుపరుపుల మింద కుర్చోని, చిలకలు కట్టి దొరవారి నోటికందిస్తా, ఆ మాట ఈ మాట మాట్లాడతా వున్నింది దొరసాని. కాగడాల ఎలతర్లో చేతికున్న నీటి గాజులు 'ధగధగా' మెరిసినాయి.

చిలకనందించిన చేతిని  పట్టుకోని చూసినాడు.

''దొరసాని! దగద్దాయమానంగా మెరిసిపోతున్న ఈ గాజుల్ని నీ చేతులకు నేనెప్పుడూ చూళ్ళేదు. ఎవరిచ్చినారు నీకు ఈ బహుమానం?'' అని అడిగినాడు దొరవారు.

''బహుమానం కాదు. ఎవరో రత్నాల



ఆధునిక దంత వైద్యం

డా॥ పి.వి. పార్ధసారథి,

M.D.S., FAACD (U.S.A)

కాస్మటిక్ డెంటల్ స్పెషలిస్ట్

దంత వైద్యమంటే భయమెందుకు?

చాలాసార్లు మనకు దంత సమస్యలున్నా కూడా వైద్యుడి దగ్గరికి పోవడంలేదంటే కారణం, దంత చికిత్సలంటేనో, వైద్యుడంటేనో భయంచేతనే! కొంత మందంటారు 'విపరీ తంగా నొప్పి పెడుతుందేమో? తట్టుకోవడం నా వల్ల కాదు! మరీ తప్పనిసరైతే చూద్దాంలే' అని. 'చికిత్స తరువాత మొహమంతా వాచి పోతుందట! ఎంత కష్టం! అనేవారు మరొకరు. కొంత మంది నన్నడుగుతుంటారు 'చికిత్స తరువాత ఎన్ని రోజులు బెడ్ రెస్ట్ తీసుకోవాలి? ఆఫీస్‌కి, పనికి వెళ్ళడం కుదరదు కదా ఎలా? సెలవుల్లో చేసుకుందాంలే, పిల్లలు అపుడు ఇంటి దగ్గర ఉంటారు' అని నెలలు, సంవత్సరాలు పోస్ట్‌ఫోన్ చేసేదెందరో! చాలా మంది కిప్పటికి దంత వైద్య ప్రక్రియలపైన అనుమానమే. సక్సెస్ అవుతుందో లేదోనని, ఈ వయసులో సాధ్యం కాదేమోనని, పళ్ళు పీకేస్తాడో ఏమో! అని డాక్టర్‌ని కలవకముందే వారే నిర్ణయించేసుకుంటారు. బాగా చదువుకున్నవారితోనైతే మరో సమస్య, పరికరాలు శుభ్రంగా వుంటాయో లేదోనని, స్టెరిలైజేషన్ సరిగా చేస్తారో లేదోనని, డిస్పోసబుల్స్ వాడుతారో లేదనని వారి భయం. ఇలాంటి భయాలు, అపోహలు మరెన్నో! అసలు విషయమేమిటంటే పై సంగతులన్ని పక్కవాళ్ళు చెప్పి భయపెట్టేవే తప్ప ఎవరూ అనుభవించినవి కావు!!



'ఆధునిక దంత వైద్యాన్ని' నమ్మండి

మనం పైన చెప్పుకుంటున్న భయాలు, అపోహలన్నింటికి సరైన సమాధానమే 'ఆధునిక దంతవైద్యం'. మీకున్న సమస్యలన్నింటిని దూరం చేసి అందమైన చిరునవ్వును, దృఢమైన నోటి ఆరోగ్యాన్ని అందించగల నేస్తం ఆధునిక దంతవైద్యం మాత్రమే. ఎటువంటి భయం, వత్తిడి లేకుండా అన్ని వయసుల వారికి వంద శాతం సక్సెస్‌తో నొప్పిలేని దంత చికిత్సలనందిస్తూ మీకు చేరువవ్వాలనే ప్రయత్నంలోఉంది. మారిన టెక్నాలజీతో సులభమైన చికిత్సా పద్ధతులతో తన స్వరూపాన్నే మార్చుకుని అన్ని వర్గాల వారికి అందుబాటులో కొచ్చింది ఆధునిక దంతవైద్యం. ఇక ఆలస్యం దేనికి?

పార్ధ ఉచిత దంత వైద్యశాల & రీసర్చి సెంటర్

600/44/77, పెద్దకాపు లే ఔట్, తిరుపతి.

ఫోన్: 0877-2250555, 2250105



## జోయా సినిమాలో టబూ

జోయా అఖ్తర్ తెలుసుకదా? జావెద్ అఖ్తర్ కూతురు. సోదరుడు ఫరాన్ అఖ్తర్ తీసిన 'దిల్‌తో పాగల్ హై'సినిమాకు అంతా ప్లాన్ చేసింది తనే. గుల్జార్ కూతురు మేఘనా దర్శకురాలయింది కదా, తను కూడా అదే బాటలో ఇప్పుడు ఓ సినిమా తీస్తోంది. ఇది మహిళా చిత్రమే అవుతుంది కదా సహజంగా. ముందు కాజోల్‌ను అనుకుంది. కానీ అది కుదరలేదు. తరువాత మాధురీని అనుకుంది. ఆవిడ కాస్తా వున్నట్టుండి అమెరికా వెళ్లిపోయింది. అక్కడినుంచి తన మేనేజర్‌తో ప్రకటన చేయించింది, కడుపుతో వున్నానూ ఓ రెండేళ్లదాకా ఇక సినిమాలూ గినిమాలూ జాన్తానై అంటూ. ఇప్పుడు తాజా కబురు ఏమిటంటే జోయా సినిమాలో కథానాయిక టబూ. షబనాకు టబూ మేనకోడలు వరస అవుతుంది. అదీ విషయం.

యాపారి అమ్ముతుంటే ముచ్చటపడి కొనుక్కున్నేను' అని జరిగినదంతా చెప్పింది దొరసాని. దొరవారికి ఎందుకో అనుమానం వచ్చింది. 'ఇవి రాజాభరణాలు. మామూలు ఆడవాళ్ళు అలంకరించుకునేవి ఎంతమాత్రమూ కాదు' అని మనసులో అనుకున్నేడు. దొరసానికి తెలియకుండా, రత్నాల యాపారి పాము పుట్టలో దాక్కుని వున్నా పట్టుకురమ్మని భటులకు ఆజ్ఞాపించినాడు.

చుట్టుపక్కల రాజ్జాలన్నీ తిరిగి రత్నాల యాపారి పెడరెక్కలు విరిచికట్టి, పట్టుకొచ్చి దొరవారి ముందు నిలబెట్టినారు. సలసలా ఉచ్చులు పోసి, గడగడా వణకతా జరిగింది చెప్పినాడు రత్నాల యాపారి. కోపంగా ఉరిమి భటులకు సైగజేసినాడు దొరవారు. 'గప్పుడు గప్పుడని', దుమ్ము రేపుకుంటా గుఱ్ఱాలేసుకోని సత్రంకాడికి పొయినారు. చెప్పులు కుడతా వుండే మాదిగోడ్ని గుఱ్ఱాల మింద నుంచే వంగి, చెరొక రెక్కా పట్టి, లగుసుకుని ఎత్తుకొనొచ్చి దొరవారి ముందు నిలబెట్టినారు.

ముందుగా రత్నాల యాపారిని చూసినాడు మాదిగోడు. తరువాత దొరను, సభలో వున్న దొర బలగాన్ని చూసినాడు. మాదిగోడి మొనుసులో ఏదో గిలి కలిగింది. ''నేను చేసిన తప్పేమిటి దొరా?'' అన్నెట్టు దీనంగా చూసినాడు.

''ఒరేయ్ మాదిగోడా! ఈ రత్నాల యాపారి నీకు తెలుసా?'' అని అడిగినాడు దొరవారు.

''తెలుసు దొరా. కాశీలో వుండే నా బిడ్డ గంగమ్మకు ఈ రత్నాల యాపారే సొంగెమెత్తకపొయ్యి యిచ్చినాడు'' అని చెప్పినాడు మాదిగోడు.

''ఏం మాట్లాడతా వుండావురా నువ్వు! గంగమ్మ నీ బిడ్డా?'' అని వురిమి చూసినాడు దొరవారు.

''అవును దొరా! గంగమ్మ నా బిడ్డే. మీ పాపాలను అంటుకుని, మిమ్మల్ని కడిగి, పుణ్యాత్ములను చేసే అంతరానిది'' అన్నేడు గసపోస్తా మాదిగోడు.

''నువ్వు సామాన్యుడివి కాదురా! మాటలు నేర్చిన మాదిగోడివి. సరే, ముందు ఈ గాజులు ఎక్కడ దొంగిలించినావో చెప్పు?'' అని గద్దించినాడు దొరవారు.

''ఇవి నా గంగమ్మ గాజులు. దొంగ ఈ రత్నాల యాపారి'' అని యాపారివైపు తిరిగి చూసినాడు.

రత్నాల యాపారి సిగ్గుతో తలవంచుకున్నాడు.

''గంగమ్మ నీ కూతురని రుజువేమిటి?'' అని అడిగినాడు దొరవారు.

''మీకు రుజువులు కావాలంటే సత్రంకాడ చేదబాయి కాడికిరా దొరా! గంగ నా బిడ్డ అవునోకాదో రుజువు చేస్తాను'' అని చెప్పినాడు మాదిగోడు.

''సరే పదా! రుజువు చెయ్యకపోతే నీ తలకాయ కోటగుమ్మానికి ఏలాడితింది'' అని హెచ్చరించినాడు దొరవారు.

ముందుగా మాదిగోడు, వెనక పెడరెక్కలు విరిచికట్టిన రత్నాల యాపారి, పల్లకీలో దొరవారు, వెనక నడుచుకుంటూ దొర బలగము, భటులు, పిలకాయలూ పెద్దోల్లూ, ముసిలీ ముతకా, ఊళ్ళో ఒగపిక్కు లేకుండా అంతా చేదబాయి కాడికి పొయ్యి గుమికూడినారు.

చేదబాయికాడ తిరణాల జరుగుతున్నట్టుండాది.

దొరకల్లా చూసి,

''బక్కెను నీళ్ళు చేదు దొరా!'' అన్నేడు.

నీళ్ళు చేది సత్తుగిన్నెలో పోసినాడు దొరవారు.

''ఇందులో మాయలేదు. ఈ నీళ్లల్లో మర్మముండాది. గంగమ్మా! నువ్వు నా బిడ్డవి అవునో కాదో రుజువు చెయ్యి తల్లీ'' అనేసరికి సత్తుగిన్నెలోని నీళ్ళల్లోనుంచి గబుక్కున చేతులు చాచింది గంగమ్మ.

ఎడమ చేతిలోని నీటిగాజులు మెరుపులు మెరిసినట్టు తళుక్కు తళుక్కుమన్నేయి. కుడిచేతికి గాజుల్లేవు. వొట్టిగా వుండాది.

అని కత చెప్పింది రాశింటి దీపం.